# Lesson Plan/ Unit plan

1.తరగతి: 6 2.విషయం: సాంఘిక శాస్త్రం 3.పాఠం పేరు :గ్లోబు – భూమి నమూనా

2. కావలసిన పీరియడ్ల సంఖ్య : 3 3. విద్యాప్రమాణాల ప్రకారం లక్ష్యాలు :

1.విషయావగాహన:

- భూమి బంతి మాదిరిగా ఉందన్న విషయాన్ని తెలుసుకుంటారు.
- గ్లోబును చూపించినపుడు ఆ వస్తువును భూమితో పోల్చి చర్చిస్తారు.
- మహాసముద్రాలు, ఖండాల గురించి తెలుసుకుంటాడు.
- అక్షాంశాలను మరియు రేఖాంశాల గురించి తెలుసుకుంటాడు.

2. ఇచ్చిన అంశాన్ని చదివి అర్థం చేసుకొని వ్యాఖ్యానించడం:

- గ్లోబు పై వ్యాఖ్యానిస్తాడు.
- అక్షం మీద భూమి ఏ విదంగా బ్రమణం చేస్తుందో వ్యాఖ్యానిస్తాడు.
- అక్షాంశ, రేఖాంశాలు ఏవిదంగా ఉపయోగపడతాయో వ్యాఖ్యానిస్తాడు.
- భారతదేశం ఏ అర్ధగోలంలో, ఏ అక్షాంశ, రేఖాంశల మధ్య ఉందో వ్యాఖ్యానిస్తాడు.

3. సమాచార నైపుణ్యాలు:

- ఖండాలు, మహాసముద్రాల వివరాలను నమోదు చేస్తాడు.
- సూర్యుడు తూర్పున ఎందుకు ఉదయిస్తాడన్న విషయాన్ని జట్టుతో కలసి మాట్లాడతాడు.
- కొలంబస్ లాంటి ఇతర అన్వేషకుల వివరాలను సేకరిస్తాడు.

## 4. సమకాలీన అంశాలపై ప్రతిస్పందన:

- గ్లోబు మీద రేఖల వల్ల ఆ ప్రాంత ఉనికిని ఏ విదంగా రూపొందించారో తెలుసుకుంటాడు.
- భూమధ్యరేఖ, ధృవాల వద్ద గల వాతావరణాన్ని అతను ఉన్న ప్రదేశ ఉష్ణోగ్రతను పోల్చి చూస్తాడు.
- తాను కొలంబస్ అయితే ఏమి చేసేవాడో తెలుపుతాడు.
- విద్యార్థి తను ఉన్న ప్రాంత అక్షాంశ, రేఖాంశాలు ఏవని ప్రశ్నిస్తాడు.

5. పటనైపుణ్యాలు:

- బంతిపైన అక్షాంశ రేఖాంశాలను గీస్తాడు.
- అక్షాంశాల పొడువును కొలుస్తాడు.
- ప్రపంచ పటంలో ఖండాలు, మహాసముద్రాలను గుర్తిసాడు.
- భూమి నమూనాను చేసుకురావడం.

6. ప్రశంశ సున్నితత్వం:

- కొలంబస్ సాహసాలను ప్రశంసిస్తాడు.
- నదులు, మహాసముద్రాలను ప్రశంసిస్తాడు.

భావనల అవగాహన వివరణ చర్చ

| పీరియడ్ | బోధనాంశం | బోధనా వ్యూహం | సామాగ్రి |
|---|---|---|---|
| 1 | భూమి ఒక గోళం | చిత్రాల పరిశీలన, చర్చ | గ్లోబు, బంతి, గోళం |
| 2 | మహా సముద్రాలు ఖండాలు | కృత్యం, ప్రపంచపటం చదవడం | ప్రపంచపటం |
| 3 | గ్లోబు మీద దిక్కులు | కృత్యం, చర్చ | గ్లోబు |
| 4 | అక్షాంశాలు | కృత్యం, చర్చ | గ్లోబు, బంతి |
| 5 | రేఖాంశాలు | కృత్యం, చర్చ | గ్లోబు, బంతి |

## టీచర్ నోట్స్

అంతర్జాలం నుండి, భూమి నమూనా వీడియో, చిత్రాలను సేకరించి పిల్లలకు ప్రదర్శించి వివరించడం

- 

## ఉపాధ్యాయుని ప్రతిస్పందనలు

- పిల్లలకు సాధ్యమైనంత ఎక్కువమందికి అవగాహన కల్పించాను, వీడియో చిత్రాన్ని చూసి పిల్లలు బాగా స్పందించారు. ప్రాజెక్టు పని చేయడానికి ఉత్సాహం చూపారు. కొంతమంది పిల్లలకు వారిలోని భావాలను చెప్పగలుగుతున్నారు కాని రాయలేక పోతున్నారు. ఉదా: రాజు,రాజ,రాము.సోము వీరికి, వారిలో ఉన్న ఊహాలను ఎలా రాయాలో నేర్పడానికి ప్రయత్నిస్తాను.